కాకతీయ
స్పైడర్
తెలుగు దిన పత్రిక

కబడ్డీ నిధుల్లో గోల్‌మాల్.. కోశాధికారిపై ఫిర్యాదు

హైదరాబాద్, జూన్ 01,(స్పైడర్) : జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు కేటాయించిన నిధుల్లో గోల్‌మాల్ జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.జూనియర్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ నిధుల్లో.. రూ.1.20 కోట్లు దుర్వినియోగం చేశారని ఆరోపణ.. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి జగదీద్‌పై కోశాధికారి శ్రీరాములుపై అబిడ్స్ పోలీసులకు అసోసియేషన్ మాజీ కార్యదర్శి సురేష్ ఫిర్యాదు చేశారు.అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జులై 02, సోమవారం, 2025

మావోయిస్టుల కుట్ర భగ్నం

పోలీసు కూంబింగ్ బలగాలను లక్ష్యంగా చేసుకున్న మందుపాతరలు

10ఐఈడీలను గుర్తించిన పోలీసు బలగాలు.. నిర్వీర్యం

చత్తీస్‌గడ్ కోహ్మమెట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

హైదరాబాద్, జూన్ 1 (స్పైడర్): ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలోని మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలే లక్ష్యంగా చేసుకుని 10 ఐఈడీ లను మావోయిస్టులు అమ ర్చారు. కూబింగ్‌లో భాగంగా ఐఈడీ బాంబులను భద్రతా బలగాలు గుర్తించాయి. అనంతరం వాటిని బలగాలు నిర్వీర్యం చేసి.. స్వాధీనం చేసుకున్నాయి. ఆదివారం ఉదయం కోహ్మమెట పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాంప్ కుతుల్ గ్రామం ఖోడ్పర్, గుర్మా అటవీ రహదారిలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఆ క్రమంలో వీటిని అవి గుర్తిం చాయి. ఇక ఈ ప్రాంతంలోనే మావోయిస్టులు నక్కి ఉండే అవకాశం ఉందంటూ భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అందులో భాగంగా ఆ పరిసర ప్రాంతాల్లో బీడీఎస్ బృందాలతో కలిసి భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయి స్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. దీంతో ఇప్పటికే జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మరణించారు. అలాగే వందల మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మరికొంత మందిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

జీతాలు బంద్

హైదరాబాద్, జూన్ 1(స్పైడర్) : చేయని తప్పుకు శిక్ష అనుభవించడం అంటే ఏంటో తెలంగాణ నీటి పారుదల శాఖ ఉద్యోగుల పరిస్థితి చూస్తే అర్థమవుతోంది. 75 మందికి పైగా ఇరిగేషన్ అధికారులకు తెలంగాణ ప్రభుత్వం జీతాలు బంద్ చేసింది. పని చేయించుకుంటున్నా.. జీతం మాత్రం చెల్లించడం లేదు. ఆర్థికశాఖ నుంచి అనుమతి రాలేదని పేర్కొంటూ జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం వేధించడం గమనార్హం. గత ఏడాది అక్టోబర్ నెల నుంచి ఈ ఏడాది ఏప్రిల్ మొదటి మాసం వంకు దఫల వారీగా ఆ శాఖలో ఎస్ ఈ ర్యాంకు స్థాయి అధి కారి నుంచి ఏఈ స్థాయి అధికారుల వరకు బదిలీలు జరిగాయి. 75మందిలో డీఈ, ఈఈ, ఎస్ఈ స్థాయి అధికారుల ను బదిలీ చేస్తూ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేయగా, ఏఈ, ఏఈఈలకు ఈ ఎన్‌సీ బదిలీ ఉత్తర్వు లు జారీ చేశారు. మొత్తం 75 మంది అధికారులకు స్థాన చలనం కలిగించారు. ఇలా బదిలీ అయిన వారిలో నలుగురు ఎస్ఈ ర్యాంకు అధి కారులు ఉండటం గమనార్హం.బదిలీ అయిన ఎస్ ఈ ర్యాంకు ఉద్యోగుల్లో వాసంతి, కె.వెంకటేశ్వర్లు, నర్సిం హారెడ్డి, విద్యావతి, ఉన్నారు. వాసంతి గతంలో బాన్సు వాడలో పనిచేయగా కల్లూరుకు బదిలీఅయ్యారు. అలా గే కె.వెంకటేశ్వర్లును మహబూబాబాద్ నుంచి వరంగ ల్‌కు, గతంలో లీవులో ఉన్న ఎస్.నర్సింహారెడ్డిని మహబూబాబాద్‌కు, విద్యావతిని కామారెడ్డి నుంచి హైదరాబాద్‌లోని వాలంటరీ ట్రైనింగ్ సెంటర్‌కు బదిలీ చేశా రు. వీరితోపాటు, 10 మంది ఈఈలు, డీఈలు, ఏఈలు కూడా ఉండగా మొత్తం 75 మందిని బదిలీ చేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం బదిలీలు కూడా జరగడం ఉద్యోగులు ఆయా స్థానాల్లో బాధ్యతలు చేపట్టి విధుల్లో కొనసాగుతున్నారు.

ఎనిమిది నెలలుగా ఇరిగేషన్ ఉద్యోగుల అవస్థలు

75 మంది అధికారులకు ముప్పతిప్పలు

బదిలీ చేసి..ఫైనాన్షియల్ క్లియరెన్స్ లేదని చెబుతున్న వైనం

ప్రిన్సిపల్ సెక్రటరీ సంతకంతోనే దఫాల వారీగా శాఖలో బదిలీలు

అగచాట్లు పడుతున్న వారిలో నలుగురు ఎస్ఈ ర్యాంకు అధికారులు సైతం

సమస్యను పట్టించుకోని ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా

బాధ్యతను విస్మరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రశ్నించేందుకు నోరుమెదపని ఉద్యోగ సంఘాలు

అరిగోసపడుతున్న ఇరిగేషన్ అధికారులు

ఎవరిది తప్పు..!? పరిష్కారమేది..!?

ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి క్లియరెన్స్ లేకుండా ఉద్యోగులను ఎందుకు బదిలీ చేసినట్లు..? ఈ విషయంలో ప్రభుత్వ పెద్దల ఆమోదంగాని, ఆదేశాలతో సంబంధం లేకుండానే ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా బదిలీలు చేశారా..? నిబంధనలకు విరుద్ధమే అనుకున్నప్పుడు బదిలీల నిలుపుదలపై గాని, కొనసాగింపు చేస్తుగాని స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడానికి ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదు? 75మంది ఉద్యోగులు గోస పడుతున్నా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విషయాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదు? అనేవి జవాబులేని ప్రశ్నలు మిగులుతున్నాయి. జీతాల్లేకుండా ఎన్నాళ్లు పనిచేస్తాం..? అంటూ ఇరిగేషన్ అధికారులు ఆగ్రహాన్ని వెల్లగక్కుతున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు నివేధించాల్సిన సంఘాల నేతలు మౌనం దాల్చడం అనుమానాలకు తావిస్తోంది. ఏడు నెలలుగా జీతాలివ్వకుండా.. ప్రభుత్వం ఏవిధంగా సమర్థించుకుంటుందన్న విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల నుంచి అంతర్గత వ్యతిరేకత మొదలవగా..త్వరలోనే బహిర్గతమైన పోరాటానికి, నిరసనలకు దిగే అవకాశం కనిపిస్తుండటం గమనార్హం.

అసలేం జరిగింది..

రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జులై 7న జీవో నెం.87ను జారీ చేస్తూ ఉద్యోగ బదిలీలను బ్యాన్ చేసింది. ఒక వేళ ఇరిగేషన్ శాఖలో బదిలీలు అవసరమైతే ప్రతిపాదనలు ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రతిపాదనలు రూపొందించి ఇరిగేషన్ శాఖ మంత్రికి పంపాల్సి ఉంటుంది. అక్కడి నుంచి క్లియరెన్స్ లభించాక ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీకి, ఫైనాన్స్ మినిస్టర్‌కు ఆ తర్వాత చీఫ్ సెక్రటరీకి ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. ఇక్కడ సీఎస్ పరిశీలన తర్వాత సీఎం ఆమోదానికి పంపుతారు. సీఎం ఆమోదం తర్వాత మొత్తంగా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతే బదిలీలు చేపట్టాలి. ఇలా జరిగే బదిలీలకే సమగ్రమైన ఆమోదం ఉన్నట్లుగా పరిగణింపు జరుగుతోంది. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉత్తర్వుల మేరకు శాఖపరమైన బదిలీలు జరిగినా గత ఏడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు జరిగిన బదిలీలకు ఫైనాన్షియల్ క్లియరెన్స్ లభించలేదు. దీంతో బదిలీలు జరిగిన 75 మంది ఇరిగేషన్ అధికారులకు జీతభత్యాలు అందకపోవడంతో వారంతా జీతమో రామచంద్ర అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

5న భారత్‌కు ప్రభాకర్‌రావు!

హైదరాబాద్, జూన్ 1(స్పైడర్) : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరి ణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు 5న భారత్‌కు రానున్నారు. 5న ఈ కేసు వ్యవహారంలో విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందానికి ప్రభాకర్ రావు సమాచారం ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానంటూ సుప్రీంకోర్టుకు ప్రభాకర్ రావు అండర్ టేకింగ్ లెటర్ రాసిచ్చినట్లుగా తెలుస్తోంది. వన్ టైం ఎంట్రీ పాస్ పోర్ట్ అందిన వెంటనే ఇండియాకు ప్రభాకర్ రావు బయలుదేరినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు అమెరికా నుండి భారత్‌కు తిరిగి వస్తున్నారు. పాస్ పోర్ట్ అందిన మూడు రోజుల్లో ఇండియాకు రావాలని ఇప్పటికే ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత 14నెలలుగా ప్రభాకర్ రావు అమెరికాలోనే తల దాచుకుంటున్న విషయం విదితమే. మరోవైపు ఈ కేసులో ప్రభాకర్ రావు కీలక నిందితుడు కావడంతో.. అతడిని విచారిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఆ క్రమంలో ప్రభాకర్ రావును విచారించేందుకు దర్యాప్తు బృందం సిద్ధమవుతోంది. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలు, స్వప క్షంలోని అసంతృప్తి నేతల ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. దీనిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సెట్) విచారణకు ఆదేశించింది. ఈ విషయాన్ని ముందుగానే పసిగ ట్టిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు గుర్తించింది. ఇక ఈ కేసుతో ప్రమేయమున్న వారిందరిని ఇప్పటికే సిట్ అధికారులు అరెస్ట్ చేసి సమగ్ర విచారణ చేపట్టారు. అందులో భాగంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ప్రభాకర్ రావును సెట్ అధికారులు గుర్తించారు. అతడిని స్వదేశానికి తీసుకు వచ్చే ప్రయత్నాలు చేశా రు. ఆ క్రమంలో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని ఆరో పించారు. ముందస్తుగా అరెస్ట్ చేయకుండా ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో సుప్రీంను కోరారు. దీంతో జస్టిస్ బీవీ నాగరత్నమ్మ, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలు విచారించారు. విచారణకు వచ్చే వరకు ప్రభాకర్ రావుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఆయనకు పాస్ పోర్ట్ అందచేయాలంది. ఈ పాస్ పోర్టు అందిన మూడు రోజుల లోపు విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. దీంతో ఆయన ఇండియాకు రానున్నారు.

ఇసుకాసురులు

ములుగు, భూపాలపల్లి జిల్లాలో ఇసుక దోపిడీ

యథేచ్ఛగా అదనపు బకెట్, జీరో దందా

అధికార పార్టీ నేతల అండదండలతో సాగుతున్న అక్రమాలు

మామూళ్లు పుచ్చుకుని సైడ్ అయిపోతున్న యంత్రాంగం

హైదరాబాద్, జూన్ 1(స్పైడర్) : ములుగు, భూపాలపల్లి జిల్లాలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతున్నది. అధి కార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఇదంతా కొనసాగడం గమనార్హం. పోలీసులు, రెవెన్యూ అధికారుల మద్దతుతో పెద్ద ఎత్తున ఇసుక దందా కొనసాగుతోంది. ములుగు నియోజకవర్గంలోని ఏటూరు నాగారం, మంగపేట మండలాల్లో, భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని వాజెడు, నూగూరు వెంకటాపురం మండలాల్లోని రీచ్‌ల్లో అదనపు బకెట్ దందాతో పాటు..జీరో దందా కూడా జరుగుతుండటం గమనార్హం. కాంట్రాక్టర్ల అండదండలతో ఎలాంటి ఆన్‌లైన్ బుకింగ్ లేకుండానే ఇసుక తరలుతున్నది. అలాగే క్వారీల వద్ద అదనపు బకెట్ దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది.

ఓవర్ లోడ్, జీరో దందాలో పోలీ సులకు పట్టుబడుతున్న లారీలే ఇందుకు నిదర్శనం.



భూపాలపల్లిలో దందా..!

మహదేవపూర్ మండలం పరిధిలో మొత్తం 13క్వారీలుండగా, ప్రస్తుతం నాలుగింటి నుంచి మాత్రమే ఇసుక రవాణా జరుగుతున్నది. మద్దులపల్లి, విలాసాగర్ , పెద్దంపేట , పంకెన క్వారీల నుంచి నిత్యం 1000లారీల ఇసుక ప్రతి రోజూ రవాణా జరుగుతోంది. ఈ క్వారీ ల్లో జీరో, అదనపు బకెట్ దందా జోరు గా సాగుతున్నట్లు పోలీసులు పట్టుకుంటున్న లారీల ద్వారా తెలుస్తున్నది. సిండికేట్‌గా మారిన కాంట్రాక్టర్లు అదనపు బకెట్ ఇసుకకు రూ. 2వేలు, లోడింగ్ చార్జి రూ.3,500, ఆపరేటర్‌కు రూ. 500, లేబర్‌కు రూ. 1,000, కాంటాకు రూ.200చొప్పున ఒక్కో లారీ నుంచి రూ.7,200 వసూలు చేస్తున్నట్లు లారీ యజమానులు ఆరోపిస్తున్నారు. మరో అదనపు బకెట్‌కు కూడా రూ.2వేలు వసూలు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఒక బకెట్‌కు 5టన్నుల చొప్పున ప్రతి లారీలో రెండుబకెట్ల (10టన్నులు) ఇసుక తరలిపోతున్నది. ఇలా రోజుకు 200 లారీల నుంచి సుమారు రూ. 18లక్షల నుంచి రూ.20లక్షల వరకు అదనపు ఆదాయాన్ని అక్రమంగా సంపాదిస్తున్నారు.

ఇసుక దోపిడీలో అంతర్యుద్ధం

ములుగు, మణుగూరు ప్రాంతాల్లోని క్వారీల నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన అధి కార పార్టీ నేతల మధ్య ఇసుక దోపిడీలో అంతర్యుద్ధం జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. ములుగు జిల్లాలోని ఓ కీలక నేత క్వారీల యాజమానులకు అండదండలుగా నిలుస్తూ.. అక్రమాల్లో వాటా పుచ్చుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనకు ఓ మంత్రి అండదండలు ఉన్న ట్లుగా ప్రచారంలో ఉండటంతో.. పోలీసులు, రెవెన్యూ అధి కారులు సైతం తమ మామూళ్లు తాము తీసుకుని పెద్దగా అడ్డులేకుండా సైడ్ అయిపోతున్నట్లు సమాచారం.